ట్రాఫిక్ సమస్యతో ఇక్కట్లు

- సర్వీసురోడ్డులో దుకాణాల ఎదుట ఇష్టారీతిగా నిలుపుతున్న వాహనాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని పోలీస్ యంత్రాంగం

మునగాల : పట్టణాల్లోని పలు ప్రధాన కూడళ్లలో, సర్వీస్‌రోడ్లలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. దీంతో పలువురు ప్రయాణికులు నానా ఇబ్బందులు పడాల్సివస్తుంది. మునగాల మండల కేంద్రంలోని సర్వీసు రోడ్లలో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలోని సర్వీసు రోడ్లలో పలు దుకాణాలు ఉండడంతో వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు దుకాణాల ఎదుట సర్వీసురోడ్లపై తమ వాహనాలు నిలిపిఉంచుతుండడంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ సర్వీసురోడ్లపై నిత్యం వందలాది ద్విచక్రవాహనాలు, పదుల సంఖ్యలో ఆటోలు, ట్రాక్టర్లు, పల్లెవెలుగు బస్సులు ప్రయాణిస్తుండడం, అదే విధంగా సర్వీస్‌రోడ్డు వెడల్పు తక్కువగా ఉండడంతో సమస్య మరింత జఠిలమవుతుంది. ముఖ్యంగా మండల కేంద్రంలోని సర్వీసు రోడ్ల నుంచి ప్రతిరోజు కోదాడ- సూర్యాపేట డిపోలకు చెందిన 8బస్సులు 32ట్రిప్పులు తిరుగుతాయి. ఈ బస్సులకు మండల కేంద్రంలోని సర్వీసు రోడ్లపై వివిధ దుకాణాలకు వచ్చే వాహనదారులు తమ వాహనాలను రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. దీనికి తోడు సర్వీసురోడ్లపై ఎదురెదురుగా పెద్ద వాహనాలు వస్తే సర్వీసు రోడ్డు పూర్తిగా మూసివేయబడుతుంది. మండల కేంద్రం కావడంతో పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ద్విచక్రవాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లపై మునగాలకు పలు పనుల నిమిత్తం రావడంతో ట్రాఫిక్‌కు మరో కారణం. ఈ సర్వీస్‌రోడ్డులోకి రావాలంటే ఇక పల్లెవెలుగు బస్సు డ్రైవర్ల బాధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీసు సిబ్బంది సర్వీస్‌రోడ్లలో వాహనాలు రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేయకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా చూసి సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


మునగాలలోని అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన వాహనాలు


ట్రాఫిక్ సమస్యతో సర్వీసు రోడ్డులో నిలిచిన బస్సు

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి



మునగాలలోని సర్వీసు రోడ్లపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలి. సర్వీసు రోడ్లపై ఇష్టారీతిగా నిలిపే వాహనాల యజమానులపై కేసులు నమోదు చేయాలి. సర్వీస్‌రోడ్డులో ట్రాఫిక్‌తో నిరంతరం ఇబ్బందులు పడుతూనే ఉన్నాం. దుకాణాదారులు తమ దుకాణాల ఎదుట వాహనాలు నిలపకుండా చర్యలు చేపట్టాలి.

– చింతకాయల ఉపేందర్, మాజీ సర్పంచ్, మునగాల

ఘనంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మకు కుంకుమ పూజ

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని త్రివేణినగర్ వద్ద గల శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వామి దేవాలయంలో ఆదివారం కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిఏటా పెనుగంచిప్రోలు నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలు తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే విధంగా భక్తులకు భారీగా అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేత విజయకుమారివెంకటరెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సోమిరెడ్డి గోవిందరెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గంగసాని ఎల్లారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చిలువేరు నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి, సైదులు, వెంకటరెడ్డి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు

చిరువ్యాపారులకు గొడుగుల పంపిణీ

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని రోడ్ల వెంట వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులకు ఆదివారం నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నేరేడుచర్ల, గరిడేపల్లి మండల కేంద్రాలలో రోడ్ల వెంట వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి ఎండి నుంచి ఉపశమనం కల్పించేందుకు రూ.20వేలతో 12గొడుగులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, సభ్యులు సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్‌రావు, బి.శ్రీనివాస్‌రావు, వెంకట్‌రెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులున్నారు.



చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

క్లుప్తంగా

వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ


ఆలయంలో తోరణాలు కడుతున్న చైర్మన్ వెంకటేశ్వరరావు, సభ్యులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయిలో గల రుక్మిణి సత్యభామగోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అంకుర్పారణ చేశారు. స్వామివారికి విశ్వక్సేన పుణ్యాహవచనం, పవిత్ర నదీజలాలతో ఉత్సవమూర్తులకు అభిషేకాలు, నవకలశ స్నపనం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ఆలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు–జ్యోతి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, సంధ్య, నందులశాస్త్రీ, హనుమంతరావు, శ్రీధర్, లక్ష్మీనరసింహారావు, ఏడుకొండలు, సింగరయ్య, ఉపేందర్ ఉన్నారు.

బండపాలెంలో నేడు స్వామివారి కల్యాణం..

పట్టణంలోని తమ్మరబండపాలెంలో గల శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయని, సోమవారం రాత్రి స్వామి వారి కల్యాణం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్


శ్రీనివాసగౌడ్

మునగాల : మండల కేంద్రంలో ఆదివారం ఆర్‌ఎంపీ, పీఎంపీల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కేంద్రానికి చెందిన మండవ శ్రీనివాస్‌గౌడ్‌ను మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పానుగోటి భుజంగరావు మాట్లాడుతూ.. అందరూ ఐక్యంగా కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఎరుకల శ్రీశైలంగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతగాని రవిబాబు, నేరేడుచర్ల, కోదాడ మండల శాఖ అధ్యక్షులు ఉపేంద్రప్రసాద్, శ్రీను, మండల ఆర్‌ఎంపీలు షేక్ జానీ, ఆదినారాయణ, అనిల్‌గౌడ్, ఖాదర్, చారి, శివగౌడ్, నాగరాజుగౌడ్, ఖాజామొయినుద్దీన్ పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాల మంజూరు హర్షణీయం

హుజూర్‌నగర్ : నియోజకవర్గానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ ఐటీఐ కళాశాల మంజూరు చేయించడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పి.కాటమయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీఐ కళాశాల ఏర్పాటుతో యువతకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హుజూర్‌నగర్‌కు మహర్దశ మొదలైందన్నారు.

ఏసీపీ కాశిరెడ్డికి సన్మానం



ఏసీపీ కాశిరెడ్డిని సన్మానిస్తున్న చక్ర వీరారెడ్డి

హుజూర్‌నగర్ రూరల్ : ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పురుషుల విభాగంలో కాంస్య పతకం సాధించిన వనస్థలిపురం ఏసీపీ పల్లె కాశిరెడ్డిని హుజూర్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చక్ర వీరారెడ్డి ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వేపల సింగారం గ్రామానికి చెందిన పల్లె కాశిరెడ్డి మేళ్ల చెరువు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుని పోలీస్ ఉద్యోగం సాధించారని, కాశిరెడ్డి ప్రస్తుతం హైదరాబాద్‌లోని వనస్థలిపురం ఏసీపీగా విధులు నిర్వహిస్తూ పలు పోలీస్ ఆటల పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం గర్వకారణమన్నారు.

అంగన్‌వాడీ టీచర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

మఠంపల్లి : మండలంలోని చెన్నాయిపాలెంలో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన గుర్రం చెన్నమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రసమియా, అంగన్‌వాడీ టీచర్లు కోరారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన అన్నమ్మ సంతాప సభలో వారు పాల్గొని కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు నీలాబాయి, సంతోషి, కుమారి, లింగమ్మ, మంజుల, పద్మ, నాగమణి, నాగలక్ష్మి, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, పార్వతి, అనంతరాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టెట్ ఫీజును వెంటనే తగ్గించాలి

హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం వ్యాప్తంగా కొన్ని లక్షల మంది టెట్, డీఎస్సీ అభ్యర్థులు ఉన్నారని అన్నారు. గతంలో టెట్ పరీక్షలకు సంబంధించి పేపర్–1కు ఫీజు రూ.200లు, పేపర్–2కు రూ.200 మాత్రమే ఉండేదని తెలిపారు. కానీ ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫీజులను రెండు పేపర్‌లకు కలిపి రూ.1600లుగా పెంచడం టెట్ అభ్యర్థులకు చాలా ఇబ్బందికర విషయమని వాపోయారు. దీంతో రాష్ట్రంలోని అభ్యర్థులకు ఆర్థికంగా నష్టం జరిగే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం భారీగా పెంచిన టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించి అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు విలాస్, కోటేశ్వర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చందర్‌రావు

మాధవరంలో ముస్లింలకు ఇఫ్తార్


మునగాల : ఇఫ్తార్‌లో పాల్గొన్న ముస్లింలు


నడిగూడెం : ఇఫ్తార్ ఇస్తున్న హమీద్

మునగాల : మండలంలోని మాధవరంలో రంజాన్ మాసం సందర్భంగా దీక్షలో ఉన్న ముస్లింలకు గ్రామానికి చెందిన చిక్కుల శేఖర్ స్థానిక మదీనా మజీద్‌లో ఆదివారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్ని మతాలు చెప్పేవి ఒకటేనని, కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ సోదరభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో మజీద్ సదరు సైదా, హుస్సేన్, బజ్జులు, బొజ్జవయా, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు హమీద్ తన తండ్రి మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్.అబ్దుల్‌రసూల్ జ్ఞాపకార్థంగా స్థానిక పాత మసీదులో ఆదివారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హమీద్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, సదర్ లతీఫ్‌బాబు, మహిమూద్, జలీల్, రఫీ, మౌలానా, జానిమియా, ఖలీల్, గులాం ఉన్నారు.

జర్నలిస్టులు ఆదర్శవంతంగా పనిచేయాలి

అనంతగిరి : జర్నలిస్టులు సమాజంలో ఆదర్శవంతంగా పనిచేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు నరేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని త్రిపురవరంలో నిర్వహించిన మండల జర్నలిస్టుల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, సమస్యల వంటి పలు విషయాలను పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా కొనసాగాలన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు హరినాథ్, సలిగంటి మురళీ, గోపయ్య, దశరథరెడ్డి, వెంకటేశ్వర్లు, గోవిందాచారి, సత్యనారాయణ, నరేష్, రహీముద్దిన్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అప్పిరెడ్డి

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

మోతె : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002–23 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల గ్రామంలో ఆదివారం సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని శ్రీతిరుపతమ్మ గోపయ్య ఆలయంలో కల్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం


భగవద్గీత ప్రచారంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని గోపాలపురంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. హోలీ పండుగను పురస్కరించుకొని భగవద్గీత జ్ఞానం అనే రంగులు చల్లుకోవాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి కోదాడ కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు సూచించారు. అనంతరం భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వంగాల మహేష్, అరుణ, నర్సింహారావు, సిరి, శైలజ, పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణం

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పాల్గుణ మాస పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాలంలో ఉభయ దేవేరులైన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని మండపంలో అదిష్ఠింపజేసి కల్యాణాన్ని అర్చకులు కనుల పండువగా జరిపించారు. మొదట కనకదుర్గ ఆలయం నుంచి దేవాలయ వద్దకు మేళ తాళాలు, హరినామ సంకీర్తనలతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం సీతారామచంద్ర స్వామి, గోదాదేవి వేణుగోపాలస్వామిని ఒకే వేదికపై అధిష్ఠింపజేశారు. కల్యాణోత్సవంలో భాగంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం జరిపి కంకణధారణ, యజ్ఞోపవీతం గావించారు. అనంతరం మంగళసూత్ర ధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలను అర్చకులు ఎస్.రాఘవాచార్యులు వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవం తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు.


పల్లకీసేవలో పాల్గొన్న ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు

ఇత్తడి తొడుగులు చేయించిన దాతకు సన్మానం..

శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి ప్రధాన ఆలయ గర్భాలయ ద్వారాలకు అర్చకులు ఎస్.రాఘవాచార్యులు– రాజ్యలక్ష్మి దంపతులు ఇత్తడి తొడుగులను తయారు చేయించి ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి పట్టువస్త్రాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, పురప్రముఖులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


దాతలను సన్మానిస్తున్న ఆలయ ఈఓ కొండారెడ్డి

శుభవార్త చర్చిలో ఉచిత వైద్యశిబిరం



వైద్యశిబిరం ప్రారంభిస్తున్న విచారణ గురువులు

మఠంపల్లి : మండల కేంద్రంలోని శుభవార్త చర్చి ఆవరణలో చర్చి కమిటీ, శుభోదయ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని విచారణ గురువులు మార్టిన్, ఇన్నారెడ్డి, సిస్టర్ రూబిన్ ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన సంయుక్తా ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించి వైద్యశిబిరంలో డాక్టర్ సంయుక్తారెడ్డి, డాక్టర్ రాయ సింధూజా బృందం పాల్గొని మహిళలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్‌రెడ్డి, శుభోదయ యూత్ అధ్యక్షుడు గాదె జయభారత్‌రెడ్డి, గాలి చిన్నపురెడ్డి, అల్లం ఇన్నారెడ్డి, గాదె సుజాత, చర్చి కమిటీ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం




పాఠశాల వార్షికోత్సవంలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

మునగాల : మండల కేంద్రంలోని సాయిగాయత్రి పాఠశాల ఐదో వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎండీ.సలీమ్‌షరీఫ్ పాల్గొని మాట్లాడారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

పల్లె రామిరెడ్డికి ఘన నివాళి


రామిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మునగాల : మండలంలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పల్లె రామిరెడ్డి(75) శనివారం గ్రామంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. దీంతో అతడి అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ మండల నాయకులు మృతదేహంపై పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామిరెడ్డి మండలంలో 50ఏళ్లుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ పురోభివృద్ధికి ఎనలేని కృషిచేశారని, ఆయన మృతి పార్టీకి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, మండల నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, భీమపంగు శంకర్, సోమపంగు గోపి, గ్రామశాఖ అధ్యక్షుడు ఎలక నరేందర్‌రెడ్డి, సంజీవరావు, నాయకులు పాల్గొన్నారు.

రామిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు : ఎమ్మెల్యే పద్మావతి

పల్లె రామిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రామిరెడ్డి ఎనలేని సేవచేశారని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పల్లె రామిరెడ్డి మృతదేహాన్ని ఆదివారం కోదాడకు చెందిన కాంగ్రెస్ నాయకులు వేనేపల్లి చందర్‌రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పార సీతయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

భక్తిశ్రద్ధలతో మట్టల పండుగ


చర్చిలో మట్టలను ప్రదర్శిస్తున్న క్రైస్తవులు

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గల చర్చిల్లో ఆదివారం మట్టల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు బైబిల్ సందేశాన్ని బోధించారు. అనంతరం క్రైస్తవులు పలు వీధుల్లో మట్టలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

155వ సారి రక్తదానం చేసిన సైదులు

నడిగూడెం : మండలంలోని చెన్నకేశ్వాపురం గ్రామానికి చెందిన మేకల సైదులు ఆదివారం ప్రముఖ సినీనటుడు రామ్‌చరణ్ జన్మదినం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. తాను ఇప్పటి వరకు 155సార్లు రక్తదానం చేసినట్లు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

సూర్యక్షేత్రంలో పూజలు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు చేశారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అదేవిధంగా క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద సత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకులు కాకులారపు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, బీరవోలు ఇంద్రారెడ్డి, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాల శర్మ, భక్తులు పాల్గొన్నారు.


సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సన్మానం


అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానించిన న్యాయవాదులు, నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్యను ఆదివారం పట్టణంలో కోదాడ, హుజూర్‌నగర్‌కు చెందిన పలువురు న్యాయవాదులు, నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కె.లక్ష్మీనారాయణరెడ్డి, అల్లం ప్రభాకర్‌రెడ్డి, ఈడుపుగంటి సుబ్బారావు, వంగవీటి రామారావు, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, పులిచింతల వెంకటరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, పశ్య రవీందర్‌రెడ్డి, గుండా రాంరెడ్డి, చింతలపూడి కరుణాకర్, ప్రసాద్, విజయ్, దేవరం సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.